మురిసిన మువ్వన్నెల పతాకం

వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవం



గాంధీబొమ్మ వీధిలో బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చంద్రంపాలెం జెడ్పీ హైస్కూల్‌లో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



కేథరిన్ విద్యార్థుల ఫ్యాన్సీ డ్రెస్ అలంకరణ



చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద పతాకావిష్కరణలో గ్రామ పెద్దలు



చంద్రంపాలెం హైస్కూల్లో విద్యార్థుల విన్యాసం



సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఐటీబీపీ బెటాలియన్ కమాండెంట్ భటేరియా

తగరపువలస: భీమిలి అర్బన్, రూరల్ పరిధిలో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలు, సచివాలయాల వద్ద నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు. జీవీఎంసీ గాంధీబొమ్మ వీధిలో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, తమ్మిన నరసింగరావు, కొప్పల కృష్ణ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీ విజయరాంపురంలో వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, సర్పంచ్ లచ్చుబుగత జగదీశ్వరరావు, గాడు తాతినాయుడు, పూసర్ల ఎర్రయ్య పతాకావిష్కరణ చేశారు. తాటితూరు ప్రాథమిక పాఠశాల కూడలిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, విద్యార్థులు పతాకావిష్కరణ చేశారు. చిట్టివలస శారద పబ్లిక్ స్కూల్‌లో చైర్మన్ అనుపమ జ్యోతిర్మయి, డైరెక్టర్ చంద్రమౌళి జాతీయ పతాకం ఆవిష్కరించారు. భీమిలి కేథరిన్ విద్యార్థులకు వేడుకల సందర్భంగా ఫ్యాన్సీ డ్రెస్ అలంకరణ పోటీలు నిర్వహించారు. బంగ్లామెట్ట జీవీఎంసీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు రెడ్డి పల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో అక్కరమాని రామునాయుడు, వెంపాడ వెంకటరమణ, పి.రవి పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. చెరకుపల్లి అవంతి, దాకమర్రి రఘు విద్యాసంస్థలు, దివీస్ లేబొరేటరీలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పద్మనాభం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకరరావు జాతీయ జెండా ఎగుర వేశారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, ఏవో పి.రాధ, వైఎస్సార్ సీపీ నాయకుడు తాలాడ పద్మనాభం, తాలాడ నరసింహనాయుడు, దున్న అబ్రహం, బోని సన్యాసినాయుడు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.వేణుగోపాల్ జెండా ఎగుర వేశారు.

మధురవాడ: చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సీసీ, గ్రీన్ క్రాప్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ విద్యార్థులు నిర్వహించిన పరేడ్, యోగా, పిరమిడ్ విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మహాత్ములను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వివేకానంద చెప్పినట్టు భారతదేశం విశ్వగురువు అవుతుందన్నారు. పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బి.మీనా, పిళ్లా సూరిబాబు, ప్రధానోపాధ్యాయులు రాజబాబు, పీడీ రాము పాల్గొన్నారు.

- పీఎం పాలెం పోలీసు స్టేషన్‌లో పోలీస్ ఇన్‌స్పెక్టర్ వై.రామకృష్ణ పతాకావిష్కరణ చేశారు.
- మధురవాడలోని విద్యుత్ శాఖ విశాఖ జోన్ - 3 కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఈఈ పోలాకి శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. అధికారులు అనిల్ కుమార్, కిరణ్‌కుమార్, బంగారునాయుడు, ఎం.రమాదేవి పాల్గొన్నారు.
- చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద గ్రామ పెద్దలు, గ్రామస్తులు సంయుక్తంగా నిర్వహించిన వేడుకల్లో పిళ్లా లక్ష్మణ పతాకావిష్కరణ చేశారు. పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, జగ్గుపిల్లి నాని, సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, నాగోతి ఎల్లన్న, పిళ్లా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అడపా లవరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈవోపీఆర్డీ కెల్ల రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు. గంభీరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) సంస్థలో జాతీయ పతాకాన్ని సంస్థ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్, పందలపాకలోని 56వ ఇండో టిబెటిన్ బోర్డర్ పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ ఎస్‌హెచ్ డీకే భటేరియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శిర్లపాలెం ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం మంజూరు చేసిన 48 ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు అందజేశారు. హెచ్‌ఎం శారద, సర్పంచ్ శిర్ల అప్పలనాయుడు, బూర్లె రమణ, పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం: భీమిలిలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్ అందించిన రాజ్యాంగం వల్లే అందరం ఎంతో ఆనందంగా జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు. జోనల్ కార్యాలయం వద్ద జెడ్సీ బొడ్డేపల్లి రాము జాతీయ జెండా ఎగురవేశారు. ది సెడార్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో సీఈవో సెరీన్, సీడీవో సునీత్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, ఏవో మంజుల పాల్గొన్నారు.



పద్మనాభంలో గణతంత్ర వేడుకల్లో నాయకులు, అధికారులు



ఆనందపురంలో జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో...



భీమిలిలో వేడుకల్లో జెడ్సీ రాము



భీమిలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వెంకటప్పడు

తగరపువలస: భీమిలి మండలం శింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట యూపీ పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకుని ప్రయోజకులు కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడు వెంకటనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, వెంకటరావు, ప్రధానోపాధ్యాయుడు గొట్టుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి



రాజేష్ (ఫైల్)

మధురవాడ : ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం మధురవాడలో కలకలం రేపింది. విధుల నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆ యువకుడు విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యుల ఆవేదనకు అంతులేకుండా పోయింది. పీఎం పాలెం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఆనందపురం మండలం గంభీరం గ్రామానికి చెందిన పిల్లి రామారావు, సీతమ్మ కుమారుడు పిల్లి రాజేష్ (23) జీవీఎంసీ మధురవాడ జోన్ - 2లో (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విభాగం) అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి వెళ్లిన రాజేష్... మళ్లీ ఇంటికి చేరలేదు. కుటుంబీకులు ఫోన్ చేసినా తీయలేదు. అనుమానంతో అన్నిచోట్లా వెతగ్గా శుక్రవారం ఉదయం కొమ్మాది ఓజోన్ వ్యాలీ రోడ్డు కుక్కలు కంపెనీ సమీపంలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ సిబ్బందితో సంఘటన స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. తల్లి పిల్లి సీతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజేష్ విషం తాగి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. ఆత్మహత్యా..? లేక వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పద్మనాభం: పద్మనాభం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని బీజేపీ యువ మోర్చ మండల అధ్యక్షుడు హెచ్.మహేష్ సర్పంచ్ తాలాడ పాపకు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఇసకలపాలెంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద జల జీవన్ మిషన్ నిధులతో తాగునీటి కోసం బోరు బావి ఏర్పాటు చేసి మూడు నెలలైనా ప్రారంభించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అర్జునపాలెంలో వీధి దీపాలు వెలిగేట్టు చర్యలు తీసుకోవలని కోరారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పద్మనాభం: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎంపీపీ కంటుబోతు రాంబాబు కోరారు. మండలంలోని మద్ది సచివాలయంలో శుక్రవారం వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. సర్పంచ్ బుగత సన్యాసమ్మ, బాందేవుపురం కో - ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు బుగత శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్పొరేటర్ పద్మకు ఎమ్మెల్సీ కల్యాణి పరామర్శ

తగరపువలస: ఇటీవల ప్రమాదవశాత్తూ కాలు ఫ్రాక్చర్ అయి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జీవీఎంసీ ఒకటో వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మను పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు సంగివలసలోని ఆమె ఇంట్లో కలిసి పరామర్శించారు. వారిలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, పేడాడ రమణి కుమారి తదితరులు ఉన్నారు.

ఆడపడుచులకు కొండంత 'ఆసరా'



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, లబ్ధిదారులు



లబ్ధిదారులకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం ఆడపడుచులకు కొండంత ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు గొల్లల ఎండాడలో శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా 312 గ్రూపులకు సంబంధించి 3,121 మంది లబ్ధిదారులకు రూ.9.65 కోట్ల చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఆడపడుచులకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదు అనే ఉద్దేశంతో వరుసగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారని కొనియాడారు. మాటకు కట్టుబడి పాలన సాగించే మనసున్న నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో పసుపు కుంకుమ పేరుతో మహిళలను చంద్రబాబు మోసం చేశారని, అందుకే ఆ పార్టీని ఇంటికి పంపించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి శాశ్వతంగా సెండాఫ్ చెప్పాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సీఎం జగన్‌ను మరలా ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఉప్పులూరి గోపి, లొడగల రామ్మోహన్, అల్లాడ ఉమామహేశ్వరరావు, నొడగల రాంబాబు, ముదుండి రాజేశ్వరి, మాదు చంటి, బుజ్జి, రాజు, చిల్లా శ్రీనివాసరెడ్డి, చెన్నాదాస్, చెన్నా ఎల్లయ్య, అప్పలస్వామి పాల్గొన్నారు.

రామాలయంలో నృత్య ప్రదర్శన

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు జీరుపేటలో శుక్రవారం కళాసాహితి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. దివ్యకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలికలు శాస్త్రీయ నృత్యం చేశారు. కళాసాహితి అధ్యక్షుడు పీఆర్‌పీ వర్మ, గౌరవ అధ్యక్షుడు రేలంగి పెదబాబు, దల్లి అప్పలరెడ్డి చిన్నారులకు జ్ఞాపికలు అందించారు.

యువకుడికి ఆర్థిక సాయం



క్షతగాత్రుని తల్లి ఎల్లమ్మకు రూ.10 వేలు చెక్కు అందిస్తున్న శ్రీరామచంద్రమూర్తి

భీమునిపట్నం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన పేద యువకుడికి కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం చేశారు. స్థానిక బోయివీధికి చెందిన కాసరపు నూకరాజు అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురవడంతో వెన్నుముకకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆమె తల్లి కాసరపు ఎల్లమ్మకు శుక్రవారం రూ.10 వేలు అందించారు.


పర్యావరణ కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు


ఆనందపురం : గ్రామాల్లో పర్యావరణ కాలుష్య నివారణకు స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నామని స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ సలహాదారు, ఐవోసీ కంపెనీ ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల ఈడీ సి.శ్రీనివాసన్ తెలిపారు. మండలంలోని ముకుందపురం, గొట్టిపల్లి పంచాయతీల్లో ఆయన శుక్రవారం పర్యటించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐవోసీ కంపెనీ సామాజిక పర్యావరణ పరిరక్షణ బాధ్యతలో భాగంగా గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల సేకరణ, వాటి విభజన, ప్రాసెసింగ్, రీ సైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సర్పంచ్‌లు కలిమి గంగరాజు, గంటా జగదీశ్వర రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్ సభ జయప్రదం చేయండి


తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం సంగివలస జాతీయ రహదారి పక్కన నిర్వహించనున్న సభను రెడ్డి, రెడ్డిక సోదరులంతా జయప్రదం చేయాలని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేష్ రెడ్డి, డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి కోరారు. శుక్రవారం వీరు చిట్టివలసలో వేర్వేరుగా మాట్లాడుతూ పెత్తందార్లకు, పేద ప్రజానీకానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల పక్షానే ఉన్నారన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడికి వస్తున్నందున అన్నివర్గాల ప్రజలు సభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ అధికారులకు అవార్డులు





కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న వైద్యురాలు ప్రశాంతి, ఎంపీడీవో లవరాజు



అవార్డులతో పద్మనాభం ఉద్యోగులు

ఆనందపురం : మండలంలోని పలువురు అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించిన ఎంపీడీవో అడపా లవరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి ఎం.గంగునాయుడు కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

మధురవాడ: మధురవాడ ప్రాంతానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.ప్రశాంతి, టెర్రస్ గార్డెన్ నిర్వాహకురాలు బంగారు ఝాన్సీ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

పద్మనాభం: ఈవోపీఆర్డీ కేవీవీఎస్ కుమార్, తునివలస పంచాయతీ కార్యదర్శి బీవీ రవి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్, పాండ్రంగి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ విశ్వేశ్వరరావు, గంధవరం సచివాలయ సర్వేయర్ లలిత, నేరెళ్లవలస సచివాలయ సర్వేయర్ వెంకట పద్మావతి కలెక్టర్ మల్లికార్జున నుంచి అవార్డులు అందుకున్నారు. వీరిలో తునివలస పంచాయతీ కార్యదర్శి బీవీ రవి ఉత్తమ కార్యదర్శిగా పదోసారి అవార్డు అందుకోవడం విశేషం.